17 వసంతాలు
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 13 మే 2024 | పేజీలు 8

## టీడీపీ నేత కారుకి నిప్పంటించిన దుండగులు




**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని జువ్వలపాలెంకు చెందిన టీడీపీ నాయకులు గాడి తిలక్ బాబు కారు కి గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి సమయంలో నిప్పంటించారు. దీంతో కారు లోపల భాగం మొత్తం పూర్తిగా దగ్ధమైంది. అర్ధరాత్రి సమయం కావడంతో వెంటనే గుర్తించలేకపోయారు. మంటలు పెద్దవవ్వడంతో అదుపు చేసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. సంఘటనపై నాయుడుపేట పోలీసులకు గాడి తిలక్ బాబు ఫిర్యాదు చేశారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీ నుండి సుళ్ళూరుపేట నియోజకవర్గానికి టికెట్ ఆశించి, అభ్యర్థిగా ప్రకటించి చివరి నిమిషంలో రద్దు కావడంతో గాడి తిలక్ బాబు టిడిపిలో చేరారు. ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తులు తిలక్ కారును తగలబెట్టడంతో నాయుడుపేట పట్టణ, పరిసర గ్రామాలలో చర్చనీయాంశంగా మారింది.

## సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలి
- ఎన్నికల్లో ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు
- జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ఓపి శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజక వర్గంలో సోమవారం నిర్వహించే పోలింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు పేర్కొన్నారు.ఆదివారం ఉదయం స్థానిక పివికెయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన డిస్ ప్యాచింగ్ సెంటర్ నందు నగర పాలక సంస్థ కమిషనర్ ఏఆర్ఓ డాక్టర్ జె. అరుణ, గుడిపాల మండల

మిగతా 2లో




అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, ఏఆర్ఓ అరుణ

## సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

- నేడు జిల్లాలో ఓటుహక్కు వినియోగించుకోనున్న 18 లక్షల, 12 వేల 980 మంది ఓటర్లు
- మొదటి స్థానంలో అత్యధిక స్థాయిలో చంద్రగిరిలో 3 లక్షల 15 వేల 159 మంది ఓటర్లు
- రెండో స్థానంలో తిరుపతి 3 లక్షల 2 వేల 503 మంది ఓటర్లు
- చివరి స్థానంలో సత్యవేడు 2 లక్షల 15 వేల 385 మంది ఓటర్లు
- ఓటర్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్
- ఐదు అంచల కేంద్ర రాష్ట్ర పటిష్టమైన పోలీస్ బందోబస్తు నడుమ తిరుపతి
- జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఏపీలో 2024 సార్వత్రిక ఎన్నికలు పటిష్ట పోలీస్ బందోబస్తు, ఆయా జిల్లాల కలెక్టర్ల, జిల్లా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల జరగనున్నాయి. ప్రధానంగా తిరుపతి జిల్లాలో 1401 పోలింగ్ స్టేషన్లో 18 లక్షల 12 వేల 980 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటర్‌కి వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లను సౌకర్యాలను సంబంధిత అధికార యంత్రాంగం చేపట్టారు. అయితే ఇందులో 696 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లగా అధికారులు గుర్తించారు. ఇందుకోసం ప్రధానంగా 888 వీడియో గ్రాఫర్ వెబ్ కాస్టింగ్ తో పాటు 964 మంది

మిగతా 2లో

## సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట చర్యలు

- ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి
- 4500 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు
- జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరిగే పోలింగ్‌కు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టి, సుమారు 4500 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ తెలిపారు. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పూర్తి భద్రత నడుమ ఎన్నికల ప్రక్రియ నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రజలందరూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల భద్రతకు కేంద్ర బలగాలు ఇతర రాష్ట్రాల నుంచి పోలీసు సిబ్బంది

మిగతా 2లో



ఎన్నికల విధుల్లో సిబ్బందికి సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్

## జర్నలిస్టులను దూషించిన ఎమ్మెల్యే భూమనపై చర్యలు తీసుకోండి



వివరాలు 5

## ఘనంగా ఆది శంకరాచార్యుల జయంతి

వివరాలు 8



## సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- సుమారు 3000 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు
- ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేల అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పూర్తి
- 236 రూట్ మొబైల్ పార్టీలతో నిరంతరం గస్తీ
- తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి అదనపు పోలీసుల రాక
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు



**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** ఈ నెల 13వ తేదీన జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల పోలింగ్ కు చిత్తూరు జిల్లా అంతటా ప్రాశంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించడానికి సుమారు 3000 మంది పోలీసులు, కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ జిల్లాలో పూర్తి భద్రత నడుమ ఎన్నికల ప్రక్రియ నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, భద్రతకు కేంద్ర బలగాలు, ఇతర రాష్ట్రాల నుండి పోలీస్ సిబ్బంది జిల్లాకు రావడం జరిగిందని, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లను ఇప్పటికే గుర్తించామని మైక్రో అబ్జర్వర్లు, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ, పూర్తి భద్రతా చర్యలు చేపట్టామన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు ఆ పరిశరాలలో ఉండకూడదు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న ఆంక్షలను పక్కాగా అమలు చేస్తామని, ఓటర్లు తప్ప వేరే వారు ఎవరు 100 మీటర్ల పరిధి లోనికి

మిగతా 2లో

## సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లాకి వస్తున్నారని, సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని మైక్రో అబ్జర్వర్లు, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ, పూర్తి భద్రతా చర్యలు చేపట్టామన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు ఆ పరిశరాలలో ఉండకూడదు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న ఆంక్షలను పక్కాగా అమలు చేస్తామని, ఓటర్లు తప్ప వేరే వారు ఎవరు 100 మీటర్ల పరిధి లోనికి రాకూడదని తెలిపారు. లా అండ్ ఆర్డర్ ను అదుపు చేస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేశామన్నారు. అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. పోలింగ్ ముందు రోజు నుండి పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు 144 సెక్షన్ ను అమలులో ఉంటుందని, లా అండ్ ఆర్డర్ సమస్య వస్తే కేసులు నమోదు చేయడానికి ఏమాత్రం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. గత ఎన్నికల సమయంలో నిర్వర్తించిన విధి విధానాలను పరిగణలోనికి తీసుకోని మరింత పకడ్బందిగా, పారదర్శకంగా ఓటింగ్ జరిగేల తగు చర్యలు తీసుకున్నామన్నారు. 286 రూట్ మొబైల్ పార్టీలతో వారికి కేటాయించిన రూట్ లలో వారు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ఉంటారని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, ఎవరైనా మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ ను అతిక్రమిస్తే వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున ప్రతి ఒక్కరు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరగడానికి సహకరించాలని కోరారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా ఎలాంటి అలసత్వం లేకుండా ఎన్నికల విదులు నిర్వర్తించాలని, పోలింగ్ లోకేషన్ బందోబస్తు సిబ్బంది నుండీ మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్సు వరకు అందరూ సమన్వయంతో శ్రమించాలన్నారు. పోలింగు రోజున జిల్లాలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే డయల్ -100 లేదా జిల్లా పోలీసు వాట్సాప్ నంబర్ 9099999977లకు సమాచారం చేరవేయాలని విజ్ఞప్తి చేశారు.

## సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**(మొదటి పేజీ తరువాయి..)**

రాకూడదని తెలిపారు. లా అండ్ ఆర్డర్ ను అదుపు చేస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయడం జరిగినదని, చెక్ పోస్ట్ ల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. పోలింగ్ ముందు రోజు నుండి పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు 144 సెక్షన్‌ను అమలులో ఉంటుందని, లా అండ్ ఆర్డర్ సమస్య వస్తే కేసులు నమోదు చేయడానికి ఏమాత్రం వెనుకాడబోము. గత ఎన్నికల సమయంలో నిర్వర్తించిన విధి విధానాలను పరిగణలోనికి తీసుకోని మరింత పకడ్బందిగా, పారదర్శకంగా ఓటింగ్ జరిగేల తగు చర్యలు తీసుకున్నాం. 236 రూట్ మొబైల్ పార్టీలతో వారికి కేటాయించిన రూట్ లలో వారు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ఉంటారని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా మరియు సజావుగా నిర్వహించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎవరైనా మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌ను అతిక్రమిస్తే వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని కావున ప్రతి ఒక్కరూ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరగడానికి సహకరించాలని కోరారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా ఎలాంటి అలసత్వం లేకుండా ఎన్నికల విధులు నిర్వర్తించాలని పోలింగ్ లొకేషన్ బందోబస్తు సిబ్బంది నుండీ మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్సు వరకు అందరూ సమన్వయంతో శ్రమించాలన్నారు.పోలింగు రోజున జిల్లాలో ఏవైనా సమస్యలు ఉత్పన్నమయితే వెంటనే డయల్ 100 లేదా జిల్లా పోలీసు వాట్సాప్ నంబర్ 9440900005లకు సమాచారం చేరవేయాలని జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు తెలిపారు.

## పేదలకు అన్నదానం

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ గా విశేష సేవలు అందిస్తూ 2021 మే 12వ తేదీన కరోనా మహమ్మారి బారిన పడి అసువులు బాసిన సేవా మూర్తి స్టాఫ్ నర్స్ రెడ్డమ్మ తృతీయ వర్ధంతి కార్యక్రమం ఆదివారం నగరం లోని స్థానిక దర్గా మిట్ట వద్ద గల రెడ్డమ్మ చారిటబుల్ ట్రస్ట్ చే నిర్మించబడిన మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద కుటుంబ సభ్యులు, బంధువుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రెడ్డమ్మ భర్త ప్రముఖ న్యాయవాది త్రిమూర్తి మాట్లాడుతూ రెడ్డమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గత సంవత్సరం మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి అనేకమంది పేదలకు మంచినీటి సదుపాయం కల్పించడం జరిగిందని, ఈ సంవత్సరం రెడ్డమ్మ జయంతి రోజున నగరంలో మరో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డమ్మ కుమార్తె, కుమారుడు ఇతర కుటుంబ సభ్యులు మిత్రులు సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.



**రెడ్డమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు అన్నదానం చేస్తున్న కుటుంబ సభ్యులు**

# సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

మైక్రా అబ్జర్వర్లు ఎప్పటికప్పుడు కంట్రోల్ రూములు ద్వారా అధికార యంత్రాంగానికి పోలింగ్ కేంద్రానికి మధ్య నిమిష నిమిషానికి ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఒకపక్క జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మరోపక్క తిరుపతి జిల్లా ఎస్పీ అక్కడ జరుగుతున్న విషయాలను ఓటింగ్ పద్ధతిని అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉంటారు. ఎక్కడైనా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ వద్ద ఏదైనా గొడవలు జరుగుతూ ఉంటే ఐదు అంచల పద్ధతిలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు నడుమ ఉక్కు పాదం తో ఆ గొడవలను ఆపేందుకు ఒకపక్క జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్, మరోపక్క తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ సైనికుల పనిచేస్తుంటారు.

ఉదయం 7 గంటల నుంచి సాయం త్రం 6 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవచ్చు. నిర్ణీత 6 గంటల సమయంలోపల క్యూ లైన్‌లో నిలబడి ఉన్న ఓటర్లకు వారి ఓటు హక్కును వినియోగించుకునే సౌకర్యాన్ని అధికార యంత్రాంగం కల్పించారు. జిల్లాలో మొత్తం మీద 18 లక్షల 12 వేల 980 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో ఎక్కువ శాతం మొదటి స్థానంలో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు 3 లక్షల15 వేల 159 మంది ఓటర్లు, రెండవ స్థానంలో తిరు పతి నియోజకవర్గానికి సంబంధించి 3 లక్షల 2 వేల 503 మంది ఓటర్లు తమ ఓటు హక్కును చివరి స్థానంలో ఉన్న సత్యవేడు నియోజక వర్గానికి సంబంధించి 2 లక్షల 15 వేల 385 మంది ఓటర్లు, అలాగే గూడూరుకు సంబంధించి 2 లక్షల 45 వేల 205 మంది ఓటర్లు, సూళ్లూరుపేటకు సంబంధించి 2 లక్షల 40 వేల 610 మంది ఓటర్లు, వెంకటగిరికి సంబంధించి 2 లక్షల 43వేల 582 మంది ఓటర్లు, శ్రీకాళహస్తికి సంబంధించి 2 లక్షల 48 వేల 536 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సోమవారం వినియోగించు కోనున్నారు. ఆయా నియోజకవర్గ పరిధిలోని ఓటర్లు విధిగా వారి ఓటు హక్కును మంచి వాతావరణంలో సద్వినియోగం చేసుకొని అధికారి యంత్రాంగానికి సహాయ సహకారాలు అందిస్తారని, అలాగే మంచి నాయకుడిని ఓటర్లు ఎన్నుకుంటారని మనమందరం ఆశిద్దాం.

# సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**(మొదటి పేజీ తరువాయి..)**



లతహశీల్దార్ ఏఆర్ఓ విజయలక్ష్మి, శ్రీనివాసులు రెడ్డిలతో కలసి మీడియా సమావేశంలో ఆర్ ఓ మాట్లాడుతూ 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం కు సంబందించి సోమవారంనాడు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించడానికి అన్ని చర్యలు పూర్తి చేయడం జరిగిందన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి డిస్ ప్యాచింగ్ సెంటర్ నందు 23 కౌంటర్లు ఏర్పాటు చేసి సెక్టోరియల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారిగా అసెంబ్లీకి పార్లమెంట్ కు సంబంధించి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు,వివి ఫ్యాట్ల్ ను మెటీరియర్లన్నీ వచ్చాయా లేవాని చెక్ చేసుకోవాలన్నారు. బెల్ కంపిణి ఇంజనీర్లు ద్వారా ఈవియంలపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. సెక్టోరియల్, రూట్ ఆఫీసుర్లు, పిఓలు,ఏపిఓలు, ఓపిఓలు, మైక్రో మైక్రో అబ్జర్వ ర్లు, వీడియో గ్రాఫర్లు పోలీస్ సిబ్బంది అందరూ మధ్యాహ్నం భోజనం చేసుకొని 2 గంటలకు సెక్టోరియల్, రూట్లు వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బస్సులు బయలుదేరి సాయంత్రం 4 గంటల కల్లా వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవలన్నారు. రాత్రికే పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఫర్నిచర్స్ ఏర్పాటు చేసుకోవాలని, పోలింగ్ ఏజెంట్లు తో మాట్లాడుకొని 13 వ తేదీ ఉదయం 5.30 గంటలకల్లా పోలింగ్ కేంద్రాలకు రావాలని ఏజెంట్లు తెలియజేయాలన్నారు. సోమవారం ఉదయం 4 గంటలకల్లా పిఓలు ఏపీఓలు, ఓపిఓలు సిబ్బంది అందరు రెడీగా ఉండాలన్నారు. 5.30 గంటలకు పోలింగ్ ఏజెంట్లు సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. మాక్ పోల్ లో 50 ఓట్లు వేయించాలి, తర్వాత వాటిని బ్లాక్ కవర్లో భద్రపరచాలన్నారు. 7 గంటల కల్లా ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలన్నారు. ఏ పోలింగ్ కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సెక్టోరియల్ ఆఫీసర్లు వాటిని పరిశీలించాలన్నారు. అదేవిధంగా సెక్టోరియల్ ఆఫీసుర్లు పోల్ డే మేనేజ్మెంట్ సిస్టం పిడియంఎస్ యాప్ ద్వారా అన్ని వివరాలు,రిపోర్ట్స్ ను పంపించాలన్నారు.ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటుకు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ప్రచార మాధ్యమాల ద్వారా ఓటు వినియోగంపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.పోలింగ్ రోజు ఎక్కడైనా ఫోల్డింగ్ ఇబ్బందులు కలిగిస్తే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎలక్షన్స్ డిటీలు హిమగిరి, ఎస్ ఓ.సౌందర్యరాజన్, సెక్టో రియల్, రూట్ ఆఫీసుర్లు,పి ఓ లు,ఏ పి ఓ లు,బి యల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణయాత్మక ఎన్నికల్లో న్యాయం ధర్మం వైపు నిలవండి

**- అభివృద్ధి చేస్తా ఆదరించండి**

**- తెలుగుదేశం అభ్యర్థి పాశం సునీల్ కుమార్**



**గూడూరు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు న్యాయం ధర్మం వైపు నిలచి ప్రజాస్వామ్యం కాపాడాలని తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పాలనలో అభివృద్ధి కుంటు పడి అవినీతి పెట్రేగి పోయిందని ఆరోపించారు. ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరులో పుట్టా.. గూడూరులో పెరిగా ఇక్కడే చదువుకొన్న ఇక్కడే కాపురం ఉన్నా గతంలో మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశా, మరల ఎమ్మెల్యే గూడూరు పట్టణం తో పాటు గూడూరు నియోజకవర్గం ను 2200కోట్ల రూపాయలు తో ఎంతో అభివృద్ధి చేశాను అనీ తెలిపారు. ఓటమి చెందిన అందుబాటులో ఉన్నానని పేర్కొన్నారు. కరోనా లాంటి విపత్తు లో కూడ గూడూరు ప్రజలకు సేవా చేశా, అప్పుడు వైసీపీ నాన్ లోకల్ నాయుకులు ఎక్కడ కనిపించలేదు అనీ తెలిపారు. అంతేకాకుండా ప్రజల పక్షం నిలబడి ఎవరికీ ఏ సమస్యలు వచ్చిన తనవంతు సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. వైసీపీ నాయుకులు అవినీతి సొమ్ము ను ఓటర్లకు పంచారని విమర్శించారు. పేదలకు ఇసుక లేకుండా చేసి ఇసుక దోపిడి, గ్రావెల్, సిలిక, క్వార్జ్ దోపిడీ చేసి వేల కోట్ల రూపాయలు సంపాదించి ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంచారన్నారు. పేదల మనిషిని, మీ బిడ్డ నీ ఆలోచన చేసి వైసీపీ అవినీతి డబ్బులు తీసుకోని ఓటు సైకిల్ కీ వేసి గెలిపించాలని వేడుకొన్నారు. గూడూరు నియోజకవర్గం ప్రజలు గుర్తించి నేడు (మే 13) జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు తనను గెలిపించాలని పాశం సునీల్ కుమార్ కోరారు. గూడూరు నియోజక వర్గంలో ఎప్పుడూలేని విధంగా వైస్సార్సీపీ నాయకులు సంపాదించిన అక్రమ సంపాదన ను గూడూరు నియోజకవర్గంలో వెదజల్లుతున్నారు. గూడూరు నియోజకవర్గం లో ఏమి అభివృద్ధి చేశారని ఓటు అడుగుతున్నారో వారు సమాధానం చెప్పాలని సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ ఎన్నికలు పేదవాడికి పెతందారుడికి జరుగుతున్న ఎన్నికలని పేర్కొన్నారు. మీ అమూల్యమైన ఓటు గుర్తును సైకిల్ గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, కోట మండలపార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తంరెడ్డి, కరుణాకర్ రెడ్డి, అబ్దుల్ రహీం, మల్లికార్జున్ రెడ్డి, గుండాల భారతి, నాయకులు పాల్గొన్నారు.

# బోయకొండలో భక్తుల రద్దీ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తజనంతో కిటకిటలాడింది. ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు కొండకి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. చల్లని తల్లి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. వేసవి ఎండలకు నడక మార్గంలో భక్తులు ఇబ్బందులకు గురి అయ్యారు. నడక మార్గంలో చలువ పందిళ్లు, విరివిగా త్రాగునీటి వసతి కల్పించాలని భక్తులు కోరారు. భక్తులకు ఉచిత అన్న ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రమౌళి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పక్కీరయ్యకు డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ ఈసీఈ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి చాకలి పక్కీరయ్యకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎం.దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసీఈ విభాగానికి చెందిన ఆచార్య ఆర్ వి ఎస్ సత్యనారాయణ మార్గదర్శకత్వంలో " డిజైన్ అండ్ ఎఫ్పిజిఎ రిలైజేషన్ ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెంట్ మాడ్యులర్ అర్థమెటిక్ ఆర్కిటెక్చర్స్ "అనే అంశంపై సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు వెల్లడించారు. ఇందుకుగాను ఆయనకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు తెలిపారు. చాకలి పక్కీరయ్యకు పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వివరించారు. చాకలి పక్కీరయ్యకు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా దేవస్థానం ప్రధాన అర్చకులు వి కరుణాకర్ జన్మదినం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు వి కరుణాకర్ గురుకుల్ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక్ శ్రీనివాసులు. దేవస్థానం ఈవో నాగేశ్వరావు కరుణాకర్ గురుకుల్ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వామి అమ్మ వాళ్ళ శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న కరుణాకర్ గురుకుల్ జన్మదినం శుభాకాంక్షలు మనస్ఫూర్తి తెలియజేస్తున్న. అదేవిధంగా కరుణాకర్ గురుకుల్ కి ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిలాలని ఆ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, డిప్యూటీఈవో ఏకాంబరం, టెంపుల్ సూపర్డెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఏఈ శివ కిషోర్, వేద పండితులు అర్ధగిరి,బాలు శర్మ, చైతన్య శర్మ, పరిచారకులు గోవింద్ శర్మ, రాకీ, దేవస్థానం సిబ్బంది ఈవో సిసి సుధీర్ యాదవ్, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు. దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కరుణాకర్‌ను సత్కరిస్తున్న చైర్మన్, ఈఓ

# కంచి కామాక్షమ్మ ఆలయంలో ఆదిశంకరాచార్య జయంతి వేడుకలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** స్థానిక డైట్ సమీపంలో ఉన్న శ్రీ కంచి కామాక్షమ్మ ఆలయంలో ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా ఆయన అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించిరు. కంచి మఠం నుంచి స్వామి వారి భక్తులు పాల్గొన్నారు. అనం తరం ఆలయంలో ఉన్న ఆదిశంకరాచార్ల పాదకులు పాలు పెరుగు తేనె హరిద్రవంతో కూడిన అభిషేకం నిర్వహించారు. స్వామి వారి చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్ర మంలో రావూరి రవికుమార్, రావూరి శ్రీనివాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# గంగ జాతర పోస్టర్ల ఆవిష్కరణ

## - డస్ట్‌బిన్స్, భారికేడ్స్ వితరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి గ్రామ దేవత శ్రీతాతయ్యకుంట గంగమ్మ జాతరను పురస్కరించుకొని నగరంలోని వివిధ వ్యాపార సంస్థలు వితరణ చేసిన జాతర పోస్టర్లును ఆదివారం గంగమ్మ ఆలయంలో ఈవో కే మమత ఆవిష్కరించారు. గంగమ్మ తల్లిపై భక్తితో నగరంలోని శుభమస్తు షాపింగ్ మాల్ అధినేతలు భయ్యా శ్రీనివాసులు, భయ్యా రవికుమార్ ఆధ్వర్యంలో 25 భారీ కెట్స్, 2 వేల జాతర పోస్టర్లు, 25 డస్ట్ బిన్స్, ఒక వాటర్ కూలర్ సుమారు 3 లక్షల రూపాయలు విలువచేసే వస్తువులను వితరణ చేశారు. అలాగే సీఎంఆర్ షాపింగ్ మాల్ 17 భారీ కెట్స్, 2 వేలు పోస్టర్లు కరప త్రాలను వితరణ చేశారు. అలాగే మేడిమిక్స్ యాజమాన్యం జాతర ఆహ్వాన పత్రికలు, 2 వేలు పోస్టర్లు, బ్యాన ర్స్‌ను ప్రసాదాలు బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మమత మా ట్లాడుతూ భక్తుల కోరిన కోరికలు తీర్చే తిరు పతి గ్రామ దేవత గంగమ్మపై అత్యంత భక్తి తో జాతరను పురస్కరించుకొని వ్యాపార సంస్థ లు తమ వంతు సాయం అందించడం అభినందనియమన్నారు. జాతరకు అవసరమయ్యే పోస్టర్లు కరపత్రాలు, ఆహ్వాన పత్రాలను అందించడంతోపాటు జాతర నేపథ్యంలో భక్తులు క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు భారీ కేట్స్ అందించడం సంతోషకరమన్నారు. వ్యాపార సంస్థలు అందించిన పోస్టర్లు, ఆహ్వాన పత్రికలు, జాతర ప్రచారానికి దోహదపడుతుందని తెలిపారు. విరందించిన భారీ కేట్స్ జాతరలో ట్రాఫిక్ నియంత్రణకు దోహదపడుతుందని తెలిపారు. భక్తులకు ప్రసాదాలు క్యారీ బ్యాగులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, శుభమస్తు షాపింగ్ మాల్ మేనేజర్ ముని శంకర్, సీఎంఆర్ షాపింగ్ మాల్ మేనేజర్ బాలకృష్ణ, వెంకటేష్, మోహన్, మేడిమిక్స్ సంస్థ ప్రతినిధులు మధుసూదన్, నరేంద్రబాబు, కరుణ కుమార్, బాలమురుగన్ వారి సిబ్బంది పాల్గొన్నారు.



# టీటీడీ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి ఆహ్వానం

## - 15 నుండి 31లోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి
## - విద్యాశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల, శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీటీడీ విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. మే 15 నుండి 31వ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని, ఆన్ లైన్‌లో దరఖాస్తు ఆంగ్ల భాషలో మాత్రమే ఉందని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం యూజర్ మాన్యువల్, ఆయా కళాశాలల ప్రాస్పెక్టస్ ను తెలుగు, ఆంగ్ల భాషల్లో అందుబాటులో ఉంచారన్నారు.

**వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలి :** దరఖాస్తులు చేసుకునే విద్యార్థులు వెబ్ సైట్ ను ఓపెన్ చేసిన వెంటనే " స్టూడెంట్ మాన్యువల్ ఇన్ ఇంగ్లీష్, మాన్యువల్ ఇన్ తెలుగు రెండు బాక్సులు ఉంటాయని, విద్యార్థులు తమకు కావలసిన బాక్సును ఎంపిక చేసుకొని అందులో దరఖాస్తు చేసే విధానాన్ని క్షుణ్ణంగా చదివిన తర్వాత ఇంటర్మీడియట్ కూర్చుకో జూనియర్ కాలేజీ ను ఎంపిక చేసుకోవాలన్నారు. టీటీడీ ఆధ్వర్యంలోని రెండు జూనియర్ కళాశాలల్లో ఉన్న గ్రూప్ లు, వాటి లోని సీట్లు, వాటిలో ప్రవేశానికి అర్హతలు, సీట్ల భర్తీ విధానం, మార్గదర్శకాలు వివరాలు కనిపిస్తాయి. విద్యార్థులు నమోదు చేసిన వివరాల ప్రకారం గడువు ముగిశాక వారి ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా ఆయా కళాశాలలో సీటు తాత్కాలికంగా ఆన్ లైన్ లో కేటాయించి, విద్యార్థులకు ఎస్ఎమ్ఎస్ పంపుతారు. సీటు పొందిన విద్యార్థి ధృవీకరణ పత్రాలను అధికారులు వారి సిస్టమ్ లోకి అప్ లోడ్ చేస్తారు. విద్యార్థి ధృవీకరణ పత్రాలలోని వివరాలు సరిగాలేకున్నా, ఆన్ లైన్ లో సరిపోల్చకున్నా (టాలీకాకున్న) సీటు రద్దు కావడంతోపాటు సిస్టమ్ నుండి ఆటోమేటిక్ గా సదరు దరఖాస్తు రద్దు అవుతుందన్నారు. విద్యార్థులు గడువుకు ముందే సరైన సమాచారాన్ని ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. గడువు ముగిశాక సవరణలకు అవకాశం ఉండదు. అందువల్ల విద్యార్థులు స్టూడెంట్ యూజర్ మాన్యువల్‌ను, కళాశాల ప్రాస్పెక్టస్‌ను పూర్తిగా చదివి ఆన్ లైన్ లో జాగ్రత్తగా దరఖాస్తు చేయాలని కోరారు. దరఖాస్తులు నింపే సమయంలో సాంకేతిక సందేహాలు, కోర్సులలోని వివిధ గ్రూపులు వసతి గృహాలు నిబంధనలు సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు.

# ఓం శక్తి ఆలయానికి రూ. 50 వేల విరాళం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గడ్డంవారి పల్లి రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఓంశక్తి అమ్మ వారి ఆలయానికి భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపకులు బోడే రామచంద్రయాదవ్ తన అను చరుడు మహేష్ ద్వారా ఓం శక్తి ఆలయ ప్రధాన నిర్వాహకులు పప్పు సావిత్రమ్మ, లక్ష్మిదేవి, భవాని లకు రూ.50 వేలు విరాళం ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఓం శక్తి ఆలయ ప్రధాన నిర్వాహకురాలు పప్పు సావిత్రమ్మ మాట్లాడుతూ గ్రామంలో మహిళ లందరూ గత పదిహేను సంవత్సరాలుగా అమ్మవారి మాలధారణ చేసి, అనునిత్యం అమ్మవారి సేవచేస్తుంటామని, ఇలా పూజా కార్యక్రమాలలో భాగంగా మన చౌడేపల్లి పట్టణంలో ఓం శక్తి అమ్మవారి దేవస్థానం లేదు కాబట్టి మేమందరం కలిసి నడుం బిగించి ఇక్కడ ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగింది. విరాళాలతో ఆలయ నిర్మాణం చేస్తున్నాం, అమ్మవారి భక్తులు ఎవరైనా విరాళం ఇవ్వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఓం శక్తి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో చిత్తూరు నియోజకవర్గంలోని ఏర్పాట్లను ఆదివారం జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, పరిశీలించారు. సోమవారం జరగనున్న పోలింగ్ ప్రక్రియలో భాగంగా చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పివికెఎన్ కాలేజీలోని ఏర్పాట్లు, ఈవీఎం స్ట్రాంగ్ రూములు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు పరిశీలించారు. చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ రాజా గోపాల్ రెడ్డి సమక్షంలో పోలీస్ సిబ్బందితో ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు ఎన్నికల విధులకు వెళ్లే సిబ్బందికి రవాణా సౌకర్యాలు వంటి వాటిపై ఆరాదీశారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా బందోబస్తు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.



## సార్వత్రిక ఎన్నికలు నిర్వహణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్**




**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతూ రెవిన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో ముందుకు వెళుతూ ఆర్ఓలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు అందిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలంటూ దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్. ఓట్ల పండుగకు మార్చి 16న ఎన్నికల షెడ్యూలు అయినప్పటి నుండి జిల్లా యంత్రాంగం మొత్తం ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమై ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా జిల్లాలో సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధం చేసారు జిల్లా ఎన్నికల అధికారి. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను నిశితంగా పరిశీలిస్తూ అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు.



## ఎన్నికలకు అంతా సిద్ధం
## నేడు పోలింగ్

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో సాధారణ సార్వాత్రిక ఎన్నికలలో భాగంగా మండలంలోని 36 పోలింగ్ బూతులు ఎన్నికలకు అంతా సిద్ధమని తహసీల్దార్ కేవి.ఆర్.వి ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేస్తూ విధ్యుత్, నీటి తదితరు మౌళిక సదుపాయాలను ఆయన పరశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న 27,615 మంది ఓటర్లు తమ ఓటు హక్కు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించు కోవాలని తెలిపారు. నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు సాధారణ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని వారు పేర్కొన్నారు. 36 పోలింగ్ బూతులో ఉన్న వివిధ పార్టీ ఏజెంట్‌లు పోలింగ్ సిబ్బందికి సహకరించాలని వారు సూచించారు.అనంతరం పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన ఎస్సై కె.శ్రీకాంత్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో మండలంలో 144 సెక్షన్ అమలు అయ్యిందని, మండలంలోని ప్రతి ఒక్క ఓటరు ఎలాంటి ప్రలోబాలకు గురి కాకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని వారు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతియుతంగా ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.



## నేడు పోలింగ్... ఎన్నికలకు సర్వం సిద్ధం

**- ఉదయం 7 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకోవచ్చు**
**- 20 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా వీడియోగ్రఫీ ఏర్పాటు**
**- జిల్లా పాలనాధికారి ప్రవీణ్ కుమార్, ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా పరిపాలన అధికారి ప్రవీణ్ కుమార్ ఆదివారం పేర్కొన్నారు. నేడు జరగనున్న ఎన్నికల సందర్భంగా ఈవిఎం మిషన్లు సిబ్బందికి పంపిణీ ప్రక్రియ సందర్భంగా స్కిట్ కళాశాలలో ఎన్నికల సామాగ్రిని పరిశీలించి సిబ్బందికి సూచనలు అందించారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం ఏడు గంటలకు ప్రారంభం అవుతుందని సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది విధులు నిర్వహిస్తారని పోలింగ్ పూర్తయిన అనంతరం తిరుపతి పద్మావతి మహిళ కళాశాలకు తరలించడం జరుగుతుందని సమస్యాత్మక ప్రాంతాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా వీడియో లైవ్ ఉంటుందని ప్రశాంతత వాతావరణంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు నియోజకవర్గంలో 2,48,536 మంది ఓటర్లు ఉన్నారని గత నెల 15వ తేదీ వరకు నమోదు చేసుకున్న వారందరికీ కోర్టుకు కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతించడం లేదని. నియోజకవర్గంలో వెయ్యి మంది పోలీస్ సిబ్బందితో విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ రవిశంకర్ రెడ్డి డి.ఎస్.పి ఉమామహేశ్వర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటరూ... ఓటు వేయడం ఇలా...

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. అక్షరాస్యులు, నిరక్షరాశులు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునే సమయం ఆసన్నమైనది. ఓటు హక్కును వినియోగించుకోవడంలో కొంతమంది అవగాహన లేకపోవడంతో పోలింగ్ బూత్‌లోకి వెళ్లి తిరిగి వచ్చేస్తున్న సంఘటనలు సైతం గత ఎన్నికలు గుర్తుచేస్తున్నాయి. అటువంటి విధానాలను 2024 సార్వత్రిక ఎన్నికల్లో పునరావృతం కాకుండా అధికారులు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఓటరు ఓటువేయడం ఎలా అంటే... పోలింగ్ బూత్‌లో పేరు, గుర్తింపు కార్డును పరిశీలించాక ఓటరు ఫోల్‌చీటీని తీసుకుని కంట్రోల్ యూనిట్ దగ్గరకి ఐడి కార్డుతో వెళ్లాలి. పోలింగ్ అధికారి తమ వద్దనున్న ఓటర్ జాబితాలో పేరును సరిచూసుకుంటాడు. ఆ తర్వాత ఓటరు రెండవ పోలింగ్ అధికారి దగ్గరకు వెళ్లాలి. అధికారి ఓటరు చూపుడు వేలుపై సిరా రాస్తాడు. తమ వద్దనున్న రిజిస్టర్లు ఓటరు వద్ద నుండి సంతకం తీసుకుంటాడు. ఒకవేళ నిరక్షరాష్యులు అయితే వేలిముద్రలు తీసుకుంటాడు. అనంతరం మూడవ పోలింగ్ అధికారి ఓటరు వద్దనున్న చీటీని పరిశీలించి తన వద్దనున్న కంట్రోల్ మీట్ నొక్కి ఓటును విడుదల చేస్తారు. ఈవీఎం మిషన్ మీద గ్రీన్‌లైట్ వెలుగుతుందో లేదో ఓటరు సరిచూసుకోవాలి. ఒకవేళ గ్రీన్ లైట్ వెలగకుండా ఉంటే అధికారిని సంప్రదించాలి. అనంతరం మీకు నచ్చిన పార్టీ గుర్తు పక్కనున్న బటన్ నొక్కితే బీఫ్ సౌండ్ వస్తుంది. తరువాత పక్కనే ఉన్న వివి ప్యాట్ మిషన్లో మీరు ఓటేసిన గుర్తు 7 సెకండ్లు కనిపిస్తుంది. తర్వాత ఓటరు ఓటింగ్ కేంద్రం నుండి తిరుగు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఇటువంటి విధానాలను ప్రతిఒక్క ఓటరు గుర్తించి తమ ఓటును నిర్భయంగా వినియోగించు కోవాలని జిల్లా అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌కు సర్వం సిద్ధం

**- ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి**

**- హింసాత్మక సంఘటనలకు తావు లేకుండా కేంద్ర, సాయుధ, రిజర్వ్ బలగాలు, రాష్ట్ర పోలీసులు పటిష్ట బందోబస్తు**

**- జిల్లా కంట్రోల్ రూం ద్వారా నిరంతర పర్యవేక్షణ, వెబ్ కాస్టింగ్, మీడియా మానిటరింగ్**

**- తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు**

**- కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** జిల్లాలో సాధారణ ఎన్నికలు -2024కు సంబంధించి ఈనెల 13న రేపు జరిగే పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని విధాలా ఏర్పాట్లు పూర్తిచేశామని, జిల్లాలో ఓటు హక్కు కలిగిన ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని, ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా కంట్రోల్ రూం ద్వారా రియల్ టైమ్‌లో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలన, మీడియా మానిటరింగ్ ఉంటుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోలింగ్ ముందు రోజైన ఆదివారం జిల్లాలోని తిరుపతి, చంద్రగిరి, గూడూరు, సూళ్ళూరుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి లో ఎన్నికల సామాగ్రి, ఈవిఎంల డిస్ట్రిబ్యూషన్‌ను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వివరిస్తూ జిల్లాలో పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని విధాల ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 18,12,980 ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఉన్న 2140 పోలింగ్ కేంద్రాల నందు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన చంద్రగిరి, తిరుపతి నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల నందు వంద శాతం వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేశామని, ఎన్నికల నిర్వహణ కొరకు 1401 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు, 964 మైక్రో అబ్జర్వర్లు, వీడియోగ్రాపర్లు 888 మందిని, 15,936 వేల మంది ఎన్నికల సిబ్బందితోపాటు దాదాపు 5 వేల మంది పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. రేపు ఉదయం 13 వ తేదీ 5.30 గంటలకు మాక్ పోల్ నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఉదయం 7.00 గంటల నుండి పోలింగ్ ప్రారంభమవుతుందని అన్నారు. వేసవి ఎండలు దృష్ట్యా పోలింగ్ కేంద్రాల యందు త్రాగునీరు, షేడ్ ఏర్పాటు, మెడికల్ క్యాంప్ లు, వీల్ చైర్ ఏర్పాటు ప్రతి మండల కేంద్రం నందు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని, పోలింగ్ సిబ్బందికి, ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం నందు సాయుధ బలగాలు, పోలీసు తగినంత బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. పోలింగ్ ప్రారంభమయినప్పటి నుండి సెక్టార్ అధికారులు, రూట్ మొబైల్ ప్రతి రెండు గంటలకు తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ తనిఖీ నిర్వహించడం జరుగుతుందని , ప్రతి పోలింగ్ కేంద్రంలోని పి.ఓ.లు PDMSయాప్ డౌన్లోడ్ చేసుకుని పోలింగ్ సంబందిత సమాచారాన్ని యాప్‌లో మాక్ పోల్ మొదలు, పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి ప్రతి 2 గం.లకు పోలింగ్ శాతం నమోదు చేయాలని తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలో అధికంగా 46 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రాలలో అందరు పార్టీల ఏజెంట్లకు సిటింగ్ సామర్థ్యం లేనందున ఎన్నికల కమీషన్ సూచనల మేరకు పోలింగ్ కేంద్రాలలో ఎక్కడైతే స్థలాభావం వలన తక్కువ స్థలం ఉండి, ఎక్కువమంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారో అక్కడ ప్రాధాన్యతా క్రమంలో ఎవరిని లోపల అనుమతి అనేది సంబంధిత ప్రిసైడింగ్ అధికారి అబ్జర్వర్ సూచనల మేరకు, రిటర్నింగ్ అధికారి, సెక్టార్ అధికారి సూచనల మేరకు సీటింగ్ కొరకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. తాజా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తింపు పొందిన జాతీయ పార్టీల అభ్యర్థులు, గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీల అభ్యర్థులు, గుర్తింపు పొందిన ఇతర రాష్ట్ర పార్టీలు ఎవరైతే వారి పార్టీ సింబల్ కేటాయించబడిన అభ్యర్థులు, రిజిస్టర్డ్ మరియు గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఇలా పోలింగ్ కేంద్రంలో స్థలం అందుబాటులో ఉన్న మేరకు అనుమతి ఉంటుందని, మిగిలిన వారు పోలింగ్ కేంద్రం బయట కూచుని అవసరం మేరకు పోలింగ్ కేంద్రం లోపలికి వెల్లి పరిశీలించవచ్చని తెలిపారు. ఇది అర్థం చేసుకుని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. పోలింగ్ ముగిసిన తర్వాత 7అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పోల్డ్ ఈవీఎంలు భద్రత నడుమ సంబందిత రెసెప్షన్ సెంటర్ల నందు బద్రపరచి మే 14న శ్రీ పద్మావతి మహిళ యూనివర్సిటీ నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ నందు సాధారణ పరిశీలకుల, రిటర్నింగ్ అధికారుల, రాజకీయ పార్టీల, అభ్యర్థుల సమక్షంలో భద్రపరచడం జరుగుతుందని వీడియో రికార్డింగ్ చేయబడుతుందని, వెబ్ కాస్టింగ్ ద్వారా ఈవిఎం ల భద్రత పర్యవేక్షణ చేయడం జరుగుతుందని పోటీ చేస్తున్న అభ్యర్థులు లేదా ఏజెంట్లు ప్రతిరోజు సీసీటీవీలో శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయంలో పరిశీలించవచ్చని, త్రీ లేయర్ సెక్యూరిటీ ఏర్పాటుతో సిఎపిఎఫ్ కేంద్ర బలగాలు, రాష్ట్ర సాయుధ బలగాలు, రాష్ట్ర పోలీసులు భద్రత కల్పిస్తారని తెలిపారు. పోలింగ్ సమయంలో ఏదైనా ఫిర్యాదులు ఉంటే 1950 టోల్ ఫ్రీ నంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. 13న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల పండుగ వాతావరణంలో నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులు, ప్రజలు సహకారం అందించాలని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

# జర్నలిస్టులను దూషించిన ఎమ్మెల్యే భూమనపై చర్యలు తీసుకోండి

**కలెక్టర్, జిల్లా ఎస్పీకి జర్నలిస్టు సంఘాల ఫిర్యాదు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఆంధ్రజ్యోతి అసిస్టెంట్ ఎడిటర్ ఉమామహేశ్వరరావు, స్టాఫ్ రిపోర్టర్ నరేంద్రలపై తన నోటికి ఇష్టం వచ్చినట్లు దూషిస్తూ బూతులు తిడుతూ అంతు చూస్తానని బెదిరించిన టిటిడి చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాల నేతలు కోరారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ కు వినతి పత్రం అందజేసి ఫిర్యాదు చేశారు. శనివారం జీవకోన ప్రాంతంలో తన కుమారుడు భూమన అభినయ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం బహిరంగ సభ నిర్వహిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఏకంగా తనకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్న ఆంధ్రజ్యోతి జర్నలిస్టులపై అక్కసు వెళ్లగక్కారు. అది కూడా పచ్చి బూతులతో, దౌర్జన్యకరంగా వాళ్ళ అంతు చూస్తానంటూ బెదిరింపులకు దిగారన్నారు. ఎన్నికల ప్రచారం చివరలో అర్థగంట సమయం ముందుగా ఇలా జర్నలిస్టులపై ఎన్నడూ లేని విధంగా విరుచుకు పడడం ఆయన దౌర్జన్యకర రాజకీయ పరిస్థితికి అద్దం పడుతుంది. అంతకు ముందు రోజే ఏకంగా ఈనాడు దినపత్రిక అధినేత రామోజీరావుపై సంచలనమైన ఆరోపణలు చేశారు. భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఈనాడు పత్రిక అధినేత రామోజీరావుని కలిసిన సందర్భంలో రెండు కోట్ల రూపాయలు డబ్బు అడిగారని అవి ఇస్తే మీ వార్తలు కూడా రాస్తామంటూ చెప్పారని బహిరంగ సభలో ఆరోపణలు చేయడమే కాకుండా ఈ వార్తలను సాక్షి పత్రికలో పెద్ద సంచలనాలనే విధంగా ప్రచురించారు. జరగనున్న ఎన్నికల్లో తన కుమారుడైన అభినయ రెడ్డి ఓడిపోతున్నాడని అర్థం చేసుకున్న భూమన కరుణాకర్ రెడ్డి అపజయాన్ని తట్టుకోలేక మతిభ్రమించి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతుండడంపై జర్నలిస్టు సంఘాలు ఖండించారు. కరుణాకర్ రెడ్డి వాక్యాలపై జర్నలిస్టులందరూ ఏకమై ఆదివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

జర్నలిస్టులు ఏఎస్ దినేష్ కుమార్, కాళహస్తి గిరిబాబు, శ్రీకాంత్, గిరిధర్, టీ జనార్ధన్, కోలా లక్ష్మీపతి, ముని రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావే శంలో భూమన కరుణాకర్ రెడ్డి వ్యవహార శైలిపై జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల నైతికతను దెబ్బతీసేలా మాట్లాడిన బెదిరించిన భూమన కరుణాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రెస్ క్లబ్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ను కలిసి ఫిర్యాదును అందజేశారు. ఈ ఎన్నికల్లో తమపై దౌర్జన్యానికి పాల్పడేందుకు రౌడీలను ప్రోత్సహిస్తూ భూమన కరుణాకర్ రెడ్డి బహిరంగ సమావేశంలో బెదిరించడం పట్ల తమకు రక్షణ కల్పించాలని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు.





## వైసీపీ యువత టీడీపీలో చేరిక

**- మహేష్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నర్సింహా యాదవ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత నాయకులు మహేష్ ఆదివారం ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు నివాసంలో టిడిపి పార్టీలో చేరారు. మహేష్, ఆయన అనుచరులకు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహయాదవ్ టిడిపి పార్టీ కండువాను వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు సూచించారు. నేడు జరగనున్న ఎన్నికల్లో జనసేన గెలుపు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, భరణి యాదవ్, దొడ్డ రెడ్డి రామకృష్ణారెడ్డి, కంకణాల రజనీకాంత్ నాయుడు, ముని టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## టౌన్ బ్యాంకు చైర్మన్‌పై కేసు నమోదు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్ర రెడ్డి(రామారావు) మరి కొంతమందిపై తిరుపతి ఈస్ట్ పోలీసులు కేసును నమోదు చేశారు. ఎన్నికల నియమావళి అమలులో ఉండగా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటరు కుటుంబాలతో కలసి కొర్లగుంటలోని ఆంజనేయస్వామి ఆలయంలో వైఎస్ఆంసీపీకి ఓటు వేయాలని ప్రమాణం చేయించారు. దీనిపై తిరుపతి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అతిథిసింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈస్ట్ పోలీసులు టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్ర రెడ్డి(రామారావు), సోదిశెట్టి నరేష్‌తో పాటు మరో ఇద్దరుపై కేసు నమోదు చేశారు. ఈ ప్రమాణానికి సంబంధించిన వీడియో వైరల్ కావడంతో ఓటర్లను ఈ విధంగా ప్రలోభ పెట్టడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని కూటమి పార్టీలు కేతం జయచంద్ర రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలి వెంకయ్యస్వామి పీఠం గాలిపాలెం,మెడనూరు సురేష్ రెడ్డి ఆయన సతీమణి శాంతి సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్రావు. శ్రీనివాస్, ప్రభాకర్, రాము, కుమార్ నాయుడు, కోట వెంకటేశ్వర్లు, పురుష నిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు సర్వం సిద్ధం

**జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడి**

**గూడూరు, మేజర్‌న్యూస్:** నేడు (13న) జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల కొరకు తిరుపతి జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్ వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని సాంకేతిక కారణాలతో ఈవీఎం మిషన్లు పనిచేయకపోతే వెంటనే సరి చేసేలా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రానికి తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ విచ్చేశారు. గూడూరు ఆర్ఓ కిరణ్ కుమార్ ఎన్నికల ప్రక్రియలో తీసుకున్న చర్యలను వివరించారు. కలెక్టర్ ఎన్నికల సిబ్బంది వద్దకు వచ్చి ఎన్నికల నిబంధనలను తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఎన్నికల సామాగ్రి పంపిణీ పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి 6 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ ఉంటుందని ఈవీఎం మిషన్ సాంకేతిక కారణాలతో నిలిచిపోతే త్వరితగతిన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉందని పోటీ చేసే అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన వారందరూ తప్పకుండా తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు.





# ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం

**- తల్లి ప్రేమ వెలకట్టలేనిది**
**- హనుమంతరావు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

కన్నతల్లిని కన్నీరు పెట్టనీయకుండా చూసుకున్న రోజే నిజమైన మాతృ దినోత్సవమని చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు అభిప్రాయపడ్డారు. ఆదివారం అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకోదండ రామాలయ దక్షిణ మాడవీధిలోని చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రంలో వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. నగరంలోని పలువు రు మాతృ మూర్తులను ఆహ్వా నించి, వారిని సముచిత రీతిన సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీపద్మావతి మహిళ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ చిత్రపు స్వరాజ్యలక్ష్మి, తల్లి గొప్పతనాన్ని వివరించి, హాజరైన మాతృ మూర్తులను సన్మానించారు. చిగోరా ఆధ్యా త్మిక సేవా కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పెంచిపెట్టారు. రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి శాలువా కప్పి, గజమాలతో హనుమంత రావును సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంతర్జాతీయ మాతృ దినోత్సవ కార్యక్రమా నికి హాజరైన వారికి అప్పలాయగుంట సుదర్శన నారసింహ మందిర నిర్వాహకు రాలు లక్ష్మీరంగనాథం, అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, జయలక్ష్మి, రాజ్యలక్ష్మి, స్వరాజ్యలక్ష్మి, పద్మావతి, ప్రభావతి, రచయిత దూబగుంట రామకృష్ణ పాల్గొన్నారు.



# పోలింగ్‌కు సర్వం సిద్ధం




ఎన్నికలకు సిద్ధం చేసిన వెదురుకుప్పం పోలింగ్ కేంద్రం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సోమవారం జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆర్వో వెంకట శివ తెలిపారు గంగాధర నెల్లూరు నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో 1834 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 251 మంది పి ఓ లు, 300 మంది ఏపీవోలు, 1203 మంది ఓపిఓలు, 50 మంది మైక్రో అబ్జర్వ్లు, 34 మంది సెక్టోరియల్ ఆఫీసర్న్లు నియమించినట్లు తెలిపారు. నియోజక వర్గంలో 2 04949 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆర్వో తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావర ణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

### గోవిందరాజస్వామివారి ఆలయంలో

# ఘనంగా భాష్యకార్ల ఉత్సవం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో భాష్యకార్ల (రామానుజాచార్యులు) ఉత్సవం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం 7 నుండి 8 గంటల వరకు భాష్యకార్ల వారిని బంగారు తిరుచ్చిపై ఆలయ చిన్నమాడ వీధి ఉత్సవం, సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు పెద్దమాడవీధి ఉత్సవం నిర్వహించారు. ఉదయం ఊరేగింపు అనంతరం ఆలయంలో తిరుమంజనం, సాత్తుమొర, ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ ధనంజయ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గొప్ప తాత్త్వికవేత్త భగవద్ రామానుజాచార్యులు

**ఆచార్య కె.రాజగోపాలన్**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**

శ్రీ వైష్ణవాన్ని, అష్టాక్షరి మంత్రంలోని అర్థన్ని సామాన్యులకు మోక్ష మార్గాన్ని ఉపదేశించి, గొప్ప తాత్త్వికవేత్తగా, సామాజిక సంస్కర్తగా భగవద్ రామానుజాచార్యులు నిలిచిపోయారని కేంద్రీయ సంస్కృత విశ్వ విద్యాలయం ఆచార్యులు కె.రాజగోపాలన్ చెప్పారు. టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో జరుగుతున్న రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసింది. ఆచార్య కె.రాజగోపాలన్ "రామానుజాచార్యులు - తిరుమల కైంకర్యాలు" అనే అంశంపై ప్రసంగిస్తూ భగవద్ రామానుజార్యులు సాక్షాత్తు ఆదిశేషుని అంశ అని తెలిపారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, తిరుమల శ్రీవారి ఆలయంలో నిర్వహించే నిత్య కైంకర్యాలు, దివ్యదేశాలలో ఆయన స్థాపించిన వ్యవస్థ నేటికి కొనసాగుతుందన్నారు. సాక్షత్తు



ఆదిశేషుడే త్రేతా యుగంలో లక్ష్మణుడిగా, కలి యుగంలో రామానుజా చార్యులుగా జన్మించి శ్రీవారికి నిత్య కైంకర్యాలు నిర్వహిస్తున్న ప్రథమ సేవకుడని తెలిపారు. తిరుమల ఆలయ నాలుగు మాడ వీధులు నిర్మించి, స్వామివారి బ్రహ్మోత్సవాలు జరిగే విధంగా ఏర్పాట్లు చేశారన్నారు. స్వామివారికి శుక్రవారం అభిషేకం ప్రవేశపెట్టి, శంఖుచక్రాలను ఏర్పాటు చేశారని చెప్పారు. తిరుమలలో జీయర్ వ్యవస్థను ఏర్పాటు చేసి, తానే మొదటి జీయర్‌గా ఉండి శ్రీవారి కైంర్యాలు చేశారని తెలిపారు. అదేవిధంగా తిరుపతిలో శ్రీ గోవిందరాజ స్వామివారిని ప్రతిష్టించి, అనేక కైంకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. తిరుమల లో ఆళ్వార్ల పాశురాలు ప్రతి సేవలో ఉండే విధంగా ఒక నియమాన్ని ఏర్పాటు చేశారు. రామానుజాచార్యుల మేనమామ శ్రీ తిరుమల నంబి తిరుమల శ్రీవారికి నిత్య కైంకర్యాలు చేశారని, శ్రీ అనంతాళ్వారు పుష్ప కైంకర్యాలు నిర్వహించారని వివరించారు. తిరుమల, తిరుపతిపై రామానుజుల ప్రభావం మెండుగా ఉందన్నారు. తిరుమల శ్రీవారికి శ్రీరామాను జాచార్యులు నిర్దేశించిన సేవలను చక్కగా నిర్వహించాలని, ఈ సేవల్లో పాల్గొంటే ఎంతో పుణ్యఫలమని వివరించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకా రులు రాజ్యలక్ష్మి బృందం గాత్ర సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ శ్రీ పురుషోత్తం, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా కోదండరాముని పుష్పయాగం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**

తిరుపతి శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో ఆదివారం పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 10 నుంచి 11 గంటల వరకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఆలయంలోని ఊంజల మండపంలో అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజా, తామర, కలువ, మొగలిరేకులు వంటి 11 రకాల పూలు, ఆరు రకాల ఆకులు కలిపి మొత్తం 3 టన్నుల పుష్పాలతో స్వామి, అమ్మవార్లకు యాగం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి దాతలు 3 టన్నుల పుష్పాలను విరాళంగా అందించారు. ఆద్యంతం శోభాయమానంగా సాగిన ఈ



పుష్పయాగ మహోత్సవాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. శ్రీరాముని జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో పుష్పయాగం చేపట్టారు. మొదటగా అర్చకులు 108 సార్లు విష్ణు గాయత్రి మంత్రాన్ని పఠించి పుష్పాలకు అధిపతి అయిన పుల్లుడు అనే దేవున్ని ప్రసన్నం చేసుకున్నారు. ఇలా చేయడం వల్ల ప్రకృతిమాత పులకించి ఎలాంటి వైపరీత్యాలు తలెత్తకుండా స్వామివారు కరుణిస్తారని నమ్మకం. బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్త దోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు. పుష్పయాగం అనంతరం రాత్రి 7 నుంచి శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో నాగరత్న, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఏఈఓ పార్థసారధి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





### ఓటరు కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా

# ఫొటో గుర్తింపు కార్డులను చూపించాలి

### - జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన సమయంలో ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా ఫోటో గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేయవచ్చున్నారు. ఏ గుర్తింపు కార్డులు చూపించి ఓటు హక్కు వినియోగించు కోవచ్చంటే. ఆధార్ కార్డ్, జాబ్ కార్డ్, బ్యాంక్, పోస్టాఫీసు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేయబడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, ఎన్‌పీఆర్ కింద ఆర్‌జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారతీయ పాస్‌పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన ఫోటోతో కూడిన సేవా గుర్తింపు కార్డులు, ఎంపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు లకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డ్, సామాజిక న్యాయం అండ్ సాధికారత, భారత ప్రభుత్వం.పైన పేర్కొన్న 12 రకాల గుర్తింపు కార్డులను ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు.ఎన్నికల కమీషన్ కల్పించిన ఈ అవకాశాన్ని ఓటర్లంతా అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ కోరారు.

# దొంగ ఓట్లు వేస్తే క్రిమినల్ కేసులు : ఎన్నికల అధికారిణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 274 పోలింగ్ బూత్‌ల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని నియోజకవర్గ ఎన్నికల అధికారిని అదితి సింగ్ తెలిపారు. ఎవరైనా ఓటింగ్ సరళిని దెబ్బతీయాలని ప్రయత్నించినా, దొంగ ఓట్లు వేయడానికి వచ్చి దొరికితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ సామాన్ల పంపిణి కార్యక్రమాన్ని అదితి సింగ్ ఆదివారం పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్వో మీడియాతో మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకున్నామని, సోమవారం ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ జరుగుతుందని, అభ్యర్థులు, వారి ఏజెంట్లు 5:30 కి హాజరు కావాలని, వీరు ఎవ్వరూ హాజరు కాకపోతే మరో 15 నిమిషాలు చూసి మాక్ పోల్ నిర్వహిస్తామన్నారు. మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,02,503 మంది ఓటర్లు వున్నారని తెలిపారు. తిరుపతి అసెంబ్లీ పరిధిలో మొత్తం 274 పోలింగ్ బూత్‌లు వున్నాయని, అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసామని, పోలింగ్ కేంద్రంలోను, బయట కూడా విడియోలు చిత్రికరించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు, త్రాగునీరు, లైటింగ్, ర్యాంపులు, వీలు చైర్లు ఏర్పాటు చేసామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా సిబ్బంది విధుల్లో వుంటారని, అవాంచనీయ సంఘటనలు ఎక్కడైన జరిగితే చట్టప్రకారం క్రిమినలు కేసులు నమోదు చేస్తామని, ఓటర్లు తమ గుర్తింపు కార్డులతో వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు పంపించాల్సిన ఈవియంలను, ఇతర పోలింగ్ సామాగ్రిని సంబంధిత పోలింగ్ సిబ్బందికి అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకర్గం ఎలక్షన్ ఆఫీసర్లు అర్బన్ ఎమ్మార్వో నారాయణ రెడ్డి, ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్ చంద్రమౌళి, మునిసిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య పర్యవేక్షించారు.





# ఘనంగా ఆది శంకరాచార్యుల జయంతి

### - శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో నాగేశ్వరరావు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ ఆది శంకరాచార్యుల జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. దేవస్థానం ఈవో నాగేశ్వరావు పాల్గొన్నారు. ముందుగా ఆదిశంకరాచార్యులకు చిత్రపటానికి పూజారి కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం ధూప దీప నైవేద్యం సమర్పించి ఈ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశంలో సనాత ధర్మం అంటే ముఖ్యంగా శివ తత్వం హిందుత్వం ఈ భారతదేశంలో ఉంది అంటే దానికి ఆది శంకరాచార్యుల వేసిన పునాది రాయి యావత్తు భారతదేశం కేవలం నడక ద్వారా పర్యటించి పామర్రు సైతం అర్థమయ్యే విధంగా శివ తత్వాన్ని తెలియజేస్తూ శివ క్షేత్రాలు అన్నీ కూడా పర్యటిస్తూ ఆ యొక్క క్షేత్రాలు అన్నీ కూడా శ్రీ చక్రము ఏర్పాటుచేసి ఈరోజుటి కూడా అన్ని శైవ క్షేత్రాల్లో తనదైన ముద్రను తీసుకున్న వ్యక్తి ఆదిశంకరాచార్యులు తెలియజేశారు. అటువంటి ఆదిశంకరాచార్యులు వారసత్వంగానే భారతదేశంలో ఉన్న బ్రాహ్మణ అందరూ కూడా ఆదిశంకరాచార్యులు గారిని అనుసరించండి వారే కాకుండా సామాన్య సైతం ఆదిశంకరాచార్యులు ఆశయాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. సర్వం శివమయం మూలంగా చెప్పినారు ప్రతిక్షణం శివయ్య ఆజ్ఞ లేనిదే ఈ యొక్క పని కూడా జరగదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణ గురుకుల్ దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, డిప్యూటీఈవో ఏకాంబరం, టెంపుల్ సూపర్డెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఏఈ శివ కిషోర్, వేద పండితులు అర్ధగిరి,బాలు శర్మ, చైతన్య శర్మ, పరిచారకులు గోవింద్ శర్మ, రాకీ, దేవస్థానం సిబ్బంది ఈవో సిసి సుధీర్ యాదవ్, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు. దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి వెండి కిరీటం విరాళం

### - దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో నాగేశ్వరరావు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఈశ్వర స్వామి దేవస్థానంనకు శ్రీకాళహస్తి వాస్తవ్యులు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో కలిసి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి 2కిలోల 318 గ్రాముల బరురువుగల సుమారు రూ. 2,25,000 విలువ గల వెండి కిరీటాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. దేవస్థానం ఈవో నాగేశ్వరావు ఆధ్వర్యంలో దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి వాస్తవ్యులు శ్రీ వెంకటేశ్వర్లు శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి వెండి కిరీటాన్ని వినాలని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. వీరికి కుటుంబ సభ్యులందరికీ కూడా ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిలాలని ఆ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు డిప్యూటీ ఈవో ఏకాంబరం తాతలు యొక్క కుటుంబ సభ్యులు దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వెండి కిరీటం విరాళంగా ఇస్తున్న దాతలు

## నేడు ఎన్నికల పోలింగ్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** 174-పలమనేరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎన్.మనోజ్ రెడ్డి, ఆర్డీఓ, పలమనేరు. పోలింగ్ స్టేషన్ల సంఖ్య: 288 స్థానాలు: 178, పంపిణీ కేంద్రం : ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాల, గుడియాతం రోడ్, పలమనేరు. హెచ్‌పి : గది నం. 108, 111, 112, 113. ఏపీఎల్‌పే : రూమ్ నం.114, 115, 116, 117, 118, మొత్తం పోలి ంగ్ సిబ్బంది : 2,090, పిఓ: 306, ఏపీఓ : 334, ఓపిఓ: 1,347, సూక్ష్మ పరిశీలకులు : 103సెక్టోరియల్ అధికారులు : 35 (రిజర్వ్‌తో సహా) మొత్తం ఓటర్లు:2,67,896, పురుష ఓటర్లు: 1,32,653, మహిళా ఓటర్లు 1,35,243, పిడబ్ల్యూడి ఓటర్లు : 3,852, పురుష ఓటర్లు : 2,381, మహిళా ఓటర్లు : 1,471, సేవా ఓటర్లు: 239, పురుష ఓటర్లు : 232, మహిళా ఓట ర్లు : 7, 18-19 ఓటర్లు : 6,578, పురుష ఓటర్లు : 3,560, మహిళా ఓటర్లు : 3,018, 85ం ఓటర్లు: 942, పురుష ఓటర్లు : 407, మహిళా ఓటర్లు : 535, పోలింగ్ మెటీరియల్:బ్యాలెట్ యూనిట్లు:369, నియంత్రణ యూనిట్లు 354, వివిపిఏటి 393, 14 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232